



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
19 జూలై, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు



» లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
» సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు

ఖమ్మం,జూలై 18:
తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం.

2లో..

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

» సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
» ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
» విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి



జనగామ,జులై 18:
జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు.

2లో

## వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,జూలై18:
రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు.

## రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్:
తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

మిగతాది 2లో

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేఉపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి



2లో

హైదరాబాద్,జులై 18 :
వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది.

## ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్




కొల్లాపూర్,జులై 18:
తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.

మిగతాద్ది 2 లో

## భవిష్యత్ లో హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ





- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యత పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని సూచించారు.
- విద్యుత్ సంస్కరణలు మొదట తానే 1999లో ప్రారంభించానని, అప్పట్లో వాటి కారణంగా అధికారం కోల్పోయినట్లు గుర్తు చేసుకున్నారు.
- తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, నిల్వ పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని ఆకాంక్షించారు.

# రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటిపేజీ తరువాయి

**ఏడాదిలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం..**

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

**ఒవైసీ కళాశాలపైనే పదేపదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు..**

ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు.సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు" అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# ఒక్క కేసులోనూ ఆధారం చూపలేడం లేదు

మొదటిపేజీ తరువాయి

నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# భవిష్యత్ లో హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. 1999లో మొదటిసారి అమలు చేశా. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. నీతి ఆయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ హైడ్రోజన్ వ్యాలీగా మారనుంది. గ్రీన్ హైడ్రోజన్ తయారీ, రవాణాకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి.ఏ రాష్ట్రానికి లేని వనరులు ఏపీకి ఉన్నాయి. ఇంధన రంగంలో సమూల మార్పులు రావాలని బలంగా కోరుకుంటున్నా.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జిమెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

మొదటిపేజీ తరువాయి

జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన

పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్గ÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.

# ఘనంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు

మిర్యాలగూడ, జూలై 18:-( వార్త మిర్రర్) మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణ రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి భారీ కేకును కట్ చేసి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కేకు తినిపించి మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదీష్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా అకాంక్షిస్తున్నామని తెలిపారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర చాల కిలకమైనదని మాజీ సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో పనిచేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో త్రికార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,4 వేములపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, షెహనాజ్ బేగం, అంగోతు హతిరాంనాయక్, చౌగాని బిక్షం గౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కట్టా మల్లేష్ గౌడ్, కుర్ర శ్రీను నాయక్, సాదినేని శ్రీనివాస్ యాదవ్, నంద్యాల శ్రీరాంరెడ్డి, పునాటీ లక్ష్మినారాయణ, పెండ్యాల పద్మ, కోదాటి రమా, తిరుమలగిరి వజ్రం, బల్లెం అయోధ్య, పశ్య శ్రీనివాస్ రెడ్డి, గుడిసె దుర్గా ప్రసాద్, ధీరావత్ రవినాయక్, గంగుల బిక్షం, తిరందాసు విష్ణు, పేరాల గుర్వ రావు, కోర్రపిడత



లింగరాజు, అన్నపర్తి గంగాధర్, ధనావాత్ శంకర్ నాయక్, ధనావాత్ వెంకటేశ్వర్లు, మాలోత్ రవీందర్ నాయక్, చందు యాదవ్, పందిరి వేణు, జానకి రెడ్డి, ధీరావత్ పాచునాయక్, ఐల వెంకన్న, లావూరి శ్రీను నాయక్, నాగభూషణం, లింగపల్లి చిరంజీవి, యాదగిరి, బైరం గోపి, రమావత్ వినోద్ నాయక్, పగిడిమర్రి నాగేంద్ర చారి, అనిల్ నాయక్, అశోక్ రెడ్డి, శ్రీనాద్, సిరసనగండ్ల ఈశ్వరచారి, శేఖర్ రెడ్డి, ఎల్లుబెల్లి నాగరాజు, అబ్బులు, నాగరాజు, దైద వెంకటేష్, దోనేటి సైదులు, మస్తాన్ నాయక్, వెంకన్న యాదవ్, షేక్ ఫయాజ్, అంజి, గోపాల్ రావు, బోయ సైదులు, కంపసాటి మధుసూదన్, కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీనునాయక్, శ్రీకాంత్, దుర్గయ్య, చిన్నా ఉన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 18 : జగిత్యాల పట్టణం చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 18.07.2025, ఆషాడ మాసం, కృష్ణ పక్షం, ఆఖరి శుక్రవారం అష్టమి పర్వ దినం పురస్కరించుకొని, అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.




## దాతల సాయం కొరకు ఎదిరిచూపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 18జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు తక్షణ చికిత్స అవసరమవుతున్నదిగా వైద్యులు సూచించారు. అయితే, లక్ష్మీనారాయణ కుటుంబ పరిస్థితి దారుణంగా ఉండటంతో అవసరమైన మందులు కొనడం, చికిత్స చేయించుకోవడం సాధ్యపడడం లేదు. ఈ నేపథ్యంలో, ఆ కుటుంబానికి తోచినంత ఆర్థికంగా తోడ్పడాలని మనసున్న ప్రతి ఒక్కరిని కోరుతున్నాము. మీరు చూపించే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ఆధారంగా నిలుస్తుంది. మానవతా దృష్టితో ముందుకొచ్చి, బాధితుడికి మన వంతు సహాయం చేయగలమని ఆశిస్తున్నాను.ఏ/సి న%శీ%బర్ .2847101000 72837ఫోన్ పే గూగుల్ పే:9177289967కొక్కుల విగ్నేష్.




## ఘనంగా శ్రీ అనఘాష్టమి వ్రతములు

మిర్యాలగూడ , జూలై 18:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలో శుక్రవారం సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం శ్రీ దత్తాత్రేయుడి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకములు జరిపిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జగన్నాథరావు, సోమన్న, జానకిరాముడు, శ్రీనివాస బాబు, విక్రం, రవికిరణ్, అంజిబాబు, వాసు పాల్గొన్నారు

## మల్లేష్ ది కులదురహంకార హత్య హంతకులను కఠినంగా శిక్షించాలి

### కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

### కేవీపీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు




మిర్యాలగూడ , జూలై 1 8:- (వార్త మిర్రర్) రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు పెరిగిపోతున్నాయని, ఏడాది కాలంలోనే 10 కులదురహంకార హత్యలు జరిగాయని కేవీపీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ (26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కాపురానికి తీసుకెళ్లేందుకు వచ్చిన సందర్భంలో యువతి తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేష్‌ను హత్య చేసినట్టు తెలిపారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని ఖరారు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన కులాంతర వివాహిత రక్షణ చట్టం వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్.మల్లేష్ హత్యలో పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. హంతకులకు కఠిన శిక్షలు విధించాలన్నారు. కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టం వెంటనే తీసుకురావాలన్నారు. మేజర్లు అయిన జంటల రక్షణ పోలీస్ శాఖ ఖచ్చితంగా కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగం కలిగించకూడదన్నారు. ప్రజాస్వామిక భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలని పిలుపునిచ్చారు.



## స్నేహానికి ధైర్యం నింపిన మిత్రులు

### ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన స్నేహితులు

సంస్థాన్ నారాయణపూర్ జూలై 18( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబాన్ని తన కుమారుడి స్నేహితులు పరామర్శించి 40,400 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మిత్రునికి మా నుండి ఎలాంటి ఇబ్బంది ఉన్న సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఎవరూ లేరని బాధపడొద్దు మేమున్నామంటూ స్నేహితులు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. స్నేహానికి నిదర్శనం ఇదే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



## హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో..

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 18... హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో శుక్రవారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకురాళ్లు చక్కగా బోనాన్ని తయారు చేశారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో సందడి చేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అందరూ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతాప్ తదితరులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం. బోనాలు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలను ఈ బోనాలు ప్రతిబింబిస్తాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బోనాలను రాష్ట్ర పండుగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ హెచడి లెనిన్ కుమార్,సరోజిని, జయలక్ష్మీ,స్వాతి, దేవిక, కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.



## వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 7 ... మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్లు చెప్పారు. అట్టి సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబితా కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు




## గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ అధికారుల దాడులు

### 14 లీటర్ల నాటు సారా, బైకు స్వాధీనం

### సిఐ వెంకట్ రెడ్డి



కల్వకుర్తి జూలై 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో శుక్రవారం నాడు నాటు సారా తయారీ కేంద్రాల పై విస్తృతంగా మెరుపు దాడులు చేశారు. వెల్దండ మండలంలో దొంగల గుట్ట తండా, జూపల్లి గ్రామంలోని పోచమ్మ తండా లో జరిగిన దాడులో సుమారు (400) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి వారి పై కేసు నమోదు చేశారు. వంగూరు మండలం లోనీ సోమ్లా తండా నుంచి కోనేటిపురంకు అక్రమంగా గ్లామర్ బైక్ పై 14 లీటర్ల నాటు సార తరలిస్తున్న కుర్ర దీప్లా అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి బైక్ స్వాదినం చేసుకున్నారు. ఈ దాడుల్లో సిఐ వెంకట్ రెడ్డి , సిబ్బంది రఘు,మహేష్, నార్యా, పరశురాం పాల్గొన్నారు.



## సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట శాసనసభ్యులు, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి హైదరాబాదులోని తన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న. తనతో పాటు చండూరు మున్సిపల్ బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షుడు నకిరేకంటి రామలింగం, ఇడం కైలాసం,బోయపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.



## జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులు కు ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 18: జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులు గా శ్రీ మూగల మారుతి ఎన్నికైందున వారికి భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే రాయికల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీ మూగల సంజీవ్ కి మండల శాఖ తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, సంకోజి మహేష్, ఉడుత రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్, భూమేష్, తిరుపతి నాయక్ మరియు మండల స్వర్ణ కారులు పాల్గొనడం జరిగింది.



## నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి

### తెలంగాణ జన సమితి

మిర్యాలగూడ ,జూలై :-( వార్త మిర్రర్) నల్లగొండ ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశములో ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని అన్నారు. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణా నదికి భారీగా వరద నీరు వస్తుంది రోజుకు రెండు అడుగుల పెరుగుతున్నప్పటికీ ఎడమ కాలుకు నీరును విడుదల చేయకపోవడం చాలా విచారకరం గత ఏడాది సాగర్ జలాశయంలో 528 అడుగుల నీరు ఉన్నప్పుడే కాలువలకు నీటిని విడుదల చేశారు 560 అడుగులకు పెరిగింది. ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని తెలంగాణ జన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఉమ్మడి నల్గొండ జిల్లాలో వర్షపాతం తక్కువ ఉండడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వరి నారులు పోసుకుని ఎదురుచూస్తున్నారు సరియైన టైంలో నీటిని విడుదల చేస్తేనే రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఆయకట్టుకు నీటిని విడుదల విషయాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వెళ్లబుచ్చారు నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనిచో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కార్యదర్శులు పులి పాపయ్య , వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు .



## మారబోయిన సంపత్ యాదవ్ దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న బంధుమిత్రులు,ప్రముఖులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సంఘసేవకులు, యువ నాయకులు కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదినఖర్మ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ మారబోయిన రాజు యాదవ్ మరియూ కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు బంధువులు, స్నేహితులు, నియోజక వర్గం కి చెందిన ప్రముఖులు హాజరై ఘనంగా నివాళు లర్పించారు.మసీద్ బండ కొండాపూర్ మారబోయిన సంపత్ యాదవ్ ఆకస్మిక మరణం చిన్న వయస్సు లోనే కీర్తిశేషులు కావడం బాధాకరం.ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలతో నివాళులర్పించి సంపత్ యాదవ్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చేసిన మంచి పనులను జ్ఞాపకం చేసుకుంటూ నివాళులర్పించడం జరిగింది. మారబోయిన సదానంద్ యాదవ్, సంపత్ యాదవ్, రాజు యాదవ్, రవి యాదవ్ లతో అభిమానులు మారబోయిన బంధుమిత్ర వర్గం పాల్గొని దశదినకర్మ కార్యక్రమం లో మారబోయిన సదానంద్ యాదవ్, సందీప్ యాదవ్, మారబోయిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని వారి చిత్ర పటానికి పూలు సమర్పించి అంజలి ఘటించారు.

## నేతాజీ నగర్ లో రేణుకఎల్లమ్మ నల్ల పోచమ్మ బోనాల సందర్భంగా పారిశుధ్య పనులు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :నేతాజీ నగర్ లో రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ బోనాల పండుగ ను జిహెచ్ఎంసి సిబ్బంది సహాయ సహకారంతో నేతాజీ నగర్ కాలనీ పరిశుభ్రం చేయించిన అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బోనాల పండుగ ఆదివారము తేదీ 20 జూలై 20 25 నాడు ఘనంగా జరుప తలపెట్టి బోనాల పండుగ జాతర చేయుటకు ఆలయ కమిటీ ద్వారా నిశ్చయించడం జరిగింది. అందరూ కలిసిమెలిసి ఆనందంగా అమ్మవారి బోనాల పండుగ జాతరను జరుపు విన్నవిస్తూ కాలనీవాసులకు ప్రతి ఒక్కరికి మహిళలు యువత పెద్దలు బాల,బాలికలు అందరు కూడా పాల్గొని పండుగ ఉత్సాహంలో పాల్గొనాలని బేరి రామచంద్ర యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆహ్వానం పలకడం జరిగింది తప్పకుండా అందరూ హాజరై అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపించుటలో మీ సహాయ సహకారాలు అందించాలని పిలుపునివ్వడం జరిగింది.




## 42 శాతం బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 18 …ఉస్మానియా యూనివర్సిటీ లో నిర్వహించన బీసీ హక్కుల బోనం కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు చిరంజీవిలు, ప్రొఫెసర్ రామ షెఫర్డ్,ప్రొఫెసర్ పరంధాములు కవి,గాయకుడు వరంగల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులు హాజరయ్యారు.తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ బిల్లును వెంటనే చేర్చాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా పెట్టాలని డిమాండ్ చేశారు, ఆల్ బ్యాక్‌వర్డ్ క్యాస్టెస్ జేఏసీ నాయకులు నూకల మధు యాదవ్ అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఆర్తై ఎన్ శంకర్,సింగర్ మల్లిక్ తేజ, విద్యార్థి నాయకులు ఆజాద్,దాసోజు లలిత,బారి అశోక్ కుమార్,అవ్వార్ వేణు కొమ్మనబోయిన సైదులు యాదవ్,వికాస్,సంధ్య, ఆకాంక్ష ,కిరణ్మై ,శ్రీధర్ యాదవ్,అశ్వణ్,సంతోష్,శివ,అభి,సురేష్,ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారితే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### మహిళా సంఘాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



మిర్యాలగూడ జూలై 18:- (వార్త మిర్రర్) మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీ గార్డెన్స్ లో మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు, సంఘాలకు సుమారు 58,64,30,239 రూపాయలు వివిధ రకాల రుణాల చెక్కును 4,197 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని 6 మండలాల 568 సంఘాలకు సుమారు 54,83,96,009రూపాయలు, వడ్డీ రాయితీ కింద 3629 సంఘాలకు 3,14,79,144 రూపాయల చెక్కులను అందేసినట్టు నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎడవెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3911 సంఘాలకు 181 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. స్త్రీ నిధీ ఋణాలు ఈ సంవత్సరం 160 సంఘాలకు రూ.2.31కొట్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. 2410 మంది కొత్త సభ్యులతో 241 సంఘాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, మాడ్ గులపల్లి, వేములపల్లి ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ, మాతంగి రమేష్, సరిత, జితేందర్ రెడ్డి, డిపిఎం సోమయ్య, ఎపిడి శ్రావణ్ కుమార్, ఎస్.రామలింగయ్య, డిపిఎం రామలింగం, మిర్యాలగూడ మహిళా సమాఖ్య- 1, 2 అధ్యక్షులు నవ్య జ్యోతి, అడవిదేవులపల్లి, వేములపల్లి, దామరచర్ల అపర్ణ, నాగమ్మ, నాగమణి, సావిత్రమ్మ, డిఎంజి రవి, స్త్రీ నిధీ మేనేజర్ సుధాకర్,ఎపిఓలు జి. కృష్ణమూర్తి, డి.ఝాన్సీ, దిలీప్ కుమార్, శేషయ్య, నిజాముద్దీన్, చంద్రశేఖర్, సీసీలు, వీధుల, హైమావతి, నాగేంద్రమ్మ, రాజేష్, అన్నపూర్ణ, పిచ్చమ్మ, అకౌంటెంట్ రాణి,శైలజ, సయిదమ్మ, సురేందర్ రెడ్డి, గోపి, రమణ, నాగయ్య, వీఓఏలు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పించిన సబితా ఇంద్రారెడ్డి కుటుంబం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి …. జూలై 1 7 …ఆషాడ మాసం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తనయుడు కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు.గురువారం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లెలగూడ కట్ట మైసమ్మ ఆలయం వరకు అశేష భక్తజన సందోహం మధ్య ఊరేగింపు జరిగింది. పోతరాజుల వీరంగం, శివసత్తుల ఆటపాటలు, భజా భజంత్రీలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆర్కే పురం అధ్యక్షులు నాగేష్ సరూర్నగర్ లోకసాని కొండల్ రెడ్డి, అంకిరెడ్డి జల్పల్లి మున్సిపాలిటీ సూ రెడ్డి కృష్ణారెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్ కందుకూరు మండల అధ్యక్షులు మన్నె జయేందర్ ముదిరాజ్ లక్ష్మీ నరసింహారెడ్డి, అరవింద్ శర్మ, సామ మహేందర్ రెడ్డి, అంజయ్య గౌడ్ మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ వార్డ్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు సబితా ఇంద్రా రెడ్డి అభిమానులు మహిళా నాయకురాలు భారీగా పాల్గొన్నారు.



## ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఏర్పాట్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి …. జూలై 1 7 … మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఛ% టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అనంతరం వచ్చే ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం లో చైతన్యపూరి పోలీస్ స్టేషన్ సీఐ మరియు ఎస్ఐ నల్లెకి ధనరాజ్ గౌడ్ పున్న గణేష్ నేత తదితర నాయకులు పాల్గొన్నారు



## చందంపేట జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో క్రీడా సామాగ్రి అందజేత

### క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేసినపానుగంటి శ్రీనివాసులు

చందంపేట జూలై 18 వార్త మిర్రర్ ::

జిల్లా పరిషత్ హై స్కూల్ చందంపేట విద్యార్థిని విద్యార్థులకు పానుగంటి శ్రీనివాసులు వారి కుమార్తె పానుగంటి అనన్య యు.ఎస్.ఎ 20వేల రూపాయల విలువగల ఐడి కార్డ్స్, బెల్టులు, క్రీడా సామాగ్రి అంద చేసినారు. ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారముతో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు సమకూర్చుకోగలుగుతున్నామని ధన్యవాదములు తెలియజేసినారు. అనన్య పానుగంటి మాట్లాడుతూ వారు బాగా చదివి వారు నచ్చిన రంగాలలో రాణించాలని కోరినారు. ఈ కార్యక్రమములో పానుగంటి మల్లయ్య, గోవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, ఎల్ మధు, పిడి వెంకట్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినారు.



## కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 18.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన ఎస్సీ విభాగం యొక్క సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కమిటీని నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ నాగరి గరి ప్రీతం ఉత్తర్వులు జారీ చేయగా సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా ఎలుకాత్రా నవీన్, వైస్ చైర్మన్లు గా బౌత్ వినోద్, గణపురం దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగాఈ.ఏ. అనిల్ కుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంటి మహేష్ బాబు, ప్రధాన కార్యదర్శులుగా ఎస్. గుణాకర్, ఉప్పరి రఘు,ఎ. ఆనంద్,అల్లుగుల జనార్దన్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఇంజనీరింగ్ విద్య కోర్సు లోని బీసీ, ఈ బీసీ విద్యార్థులకు 10వేల ర్యాంకు, సీలింగ్ ఎత్తి వేయాలని రాష్ట్ర టిఎస్ సి హెచ్ఈ కి బీసీఎస్ఎఫ్ వినతిపత్రం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 18…ఓయూ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యా కోర్సులలో ప్రభుత్వం నుండి బోధన ఫీజులు, స్కాలర్షిప్ లలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థుల కు ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి స్థాయిలో బోధన ఫీజులను చెల్లిస్తుంది. అదేవిదంగా బీసి, ఈ బీసీ విద్యార్థుల కు ర్యాంకు సీలింగ్ ఎత్తివేసి పూర్తి స్థాయిలో బోధన ఫీజులు చెల్లించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు..బీసీ, ఈ బీసీ ఉమ్మడి రాష్ట్రము లో తీసుకొచ్చిన ఎంసెట్ లో 10 వేలలోపు ర్యాంకు, ఈసెట్ లో వెయ్యి లోపు ర్యాంకు పరిమితి నిబంధన కొనసాగుతుందని వారు తెలిపారు.ఇంజనీరింగ్ 10వేల లోపు ర్యాంకు సాధించిన నిరుపేద బీ సి, ఈబిసి లకు మాత్రమే వారు చేరిన కళాశాల లో ఎంత ఫీజు ఉంటే అంతా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. అపైన ర్యాంకులు వచ్చిన వారికీ వారు చేరిన కళాశాల లో ఫీజు ఎంత ఉన్నపటికీ కనీస ఫీజుగా, ఉన్న రూ. 35 వేలనే సర్కారు రీయి%శీ%బర్స్మెంట్ చేస్తుంది. రాష్ట్రము లో 148 కళాశాలు ఉండగా నాలుగు ఐదు, మినహా అన్నింటా ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మొత్తం కన్నా ఎక్కువ ఫీజులు ఉన్నాయి. గరిష్ట ఫీజు రూ. 1.65 లక్షలు గా ఉంది. మధ్యస్థాయి కళాశాల లో 60 వేల నుంచి రూ. లక్ష వరకు ఫీజులు ఉన్నాయి. ఏటా ఈ కళాశాల లో చేరుతున్న దాదాపు 35-40 వేల మంది బీసీ, ఈ బీసీ విద్యార్థులపై ఆమేరకు బోధన ఫీజులు భారం పడుతుంది. లేదంటే సాధారణ కళాశాల లలో చేరాల్సి వస్తుంది. ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాలనుండి పరిగణలోకి తీసుకుంటే దాదాపు 1.5 లక్షల మంది బీసీ, ఈబీసీ ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యక్రమం లో భూషన్, చందు, గణేష్, సురేష్, అభి సురేష్, శ్రీధర్, మధు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.